పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

**నుండి,**

**శ్రీ చిన్న తాతయ్య ,**

**మిషన్ డైరెక్టర్, మెప్మా,**

**గుంటూరు, ఆంధ్రప్రదేశ్.**

**సర్క్యులర్ నెం.450 / D2/ NUHM/2019-20, తేది: /07/2019**

**విషయము:** మెప్మా, ఆరోగ్యము & పౌష్టికాహారం – ది.01.08.2019 నుండి 07.08.2019 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమము నిర్వహించుట కొరకు – మార్గదర్శకాలు జారీచేయుట – గురించి.

**సందర్భము:** వార్షిక హెల్త్ క్యాలెండరు -2019-20 మిషన్ డైరెక్టర్ మెప్మా వారి నుండి పథకసంచాలకులకు, జి.వి.యం.సి, మరియు వి.యం.సి. పథక అధికారులకు

**&&&&**

పట్టణ పేదరిక నిర్మూలనకు విశేష కృషిసల్పుతున్న మెప్మా సంస్థ పేదరిక నిర్మూలనలో ఆరోగ్యం ప్రముఖ పాత్ర పోషిస్తుందని గుర్తెరిగి మెప్మాలో సామాజిక ఆర్థిక కార్యక్రమాలతో సమానంగా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టడం అందరికీ విదితమే. 2019 మెప్మా ఆరోగ్య వార్షిక క్యాలెండర్ ప్రకారం ప్రతీ నెలా ఒక ఆరోగ్య కార్యక్రమముపై సంఘసభ్యులకు అవగాహన కల్పించుటకు మెప్మా సంస్థ ప్రణాళిక సిద్ధం చేసి దానిని సందర్భము -1 ద్వారా పథక సంచాలకులకులందరికీ పంపుతూ తగు చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించడమయినది. దాని ననుసరించి ఇంతవరకు ప్రతి నెలా అన్ని మునిసిపాలిటీలలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరిగినది. దీనిలో భాగంగా ది.01.08.2019 నుండి 07.08.2019 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఈ కార్యక్రమము అమలు మార్గదర్శకాల గురించి సంక్షిప్తంగా క్రింద పేర్కొనబడినది.

**ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7 వరకూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమము**

బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు త్రాగించడం పై ఇప్పటికి 35% మంది మహిళలు పాటించడం లేదని యూనిసెఫ్ స్పష్టం చేసింది మొదటి గంటలోపు తల్లిపాలు త్రాగించక పోవడం వలన ఆ బిడ్డకు అందవలసిన అత్యంత కీలకమైన పౌష్టికాహారము మరియు రోగనిరోధక శక్తి అందకపోవడం వలన భవిష్యత్తులో అనేక రోగాల బారిన పడే అవకాశము ఉన్నది. కావున ఈ అంశముపై పట్టణ పేదలకు అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతగానో ఉన్నది.

దీనిలో భాగంగా మెప్మా సంస్థ ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ శాఖ మరియు మహిళా అభివృద్ది శిశు సంక్షేమ శాఖ సౌజన్యం లో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7' 2019 వరకూ ప్రపంచ తల్లిపాల

వారోత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించింది. ఈ కార్యక్రమములో మెప్మా లోని స్వయం సహాయక సంఘ సభ్యులు మరియు మహిళా ఆరోగ్య సమితి సభ్యులు ఈ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించు కార్యక్రమంలో క్రింది కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు చేపట్టవలెను:

- UHND ఏర్పాటు చేసి అక్కడకు వచ్చిన గర్భిణీ స్త్రీ మరియు బాలింతలకు అవగాహన కల్పించవలెను.
- గర్భిణీ స్త్రీ లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారికి తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించవలెను.
- అంగన్వాడి లలో పౌష్టికాహారం కొరకు వచ్చిన గర్భిణీ స్త్రీ మరియు బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత పై అవగహన కల్పించవలెను.
- తల్లి పాల అవగాహన కొరకు ప్రజా ర్యాలీలను నిర్వయిచవలెను.

కావున అన్ని జిల్లాల/ జి.వి.ఎం.సి. ప్రాజెక్ట్ డైరెక్టర్లు మరియు వి.ఎం.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ మీ పరిధిలోని అన్ని పట్టణ సమాఖ్యలలో రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 1 నుంచి ఆగస్టు 7' 2019 వరకూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలి. ఈ అవగాహనా కార్యక్రమమునకు సంబంధిత శాఖల నిపుణులను ఆహ్వానించి తల్లి పాల ఆవశ్యకత పై ప్రజలలో అవగాహన కల్పించాలి. మరియు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలలో సంబంధిత మెప్మా సిబ్బంది పాల్గొనేలా చర్యలు తీసుకోవలెను. ఈ కార్యక్రమ నిర్వహణకు అగు ఖర్చులను విమెన్ హెల్త్ క్లబ్బులలో ఉన్న అన్-టైడ్ ఫండ్ నుండి రూ.5000/- మించకుండా వినియోగించుకోగలరు. కార్యక్రమ అనంతరం సంబంధిత నివేదికలను (ఫోటోలు, పేపర్ క్లిప్పింగ్స్ తో సహ) మిషన్ డైరెక్టర్ మెప్మా కు పంపవలెనని ఆదేశించడమైనది.

<u>**అనుభందం:**</u> తల్లిపాల ఆవశ్యకతకు సంబందించిన కరధీపికను దీనికి జతపరచడమైనది.

సం/-

**మిషన్ డైరెక్టర్**

**మెప్మా, ఆంధ్రప్రదేశ్**

**వరకు:-**

**పథక సంచాలకులందరికీ, జి.వి.ఎం.సి. మరియు వి.ఎం.సి. పదాదికారులకు.**

**వరకు:** 1. శ్రీయుత డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, CDMA వారికి.

2. శ్రీయుత కమీషనర్ ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ శాఖ వారికి.
3. శ్రీయుత. డైరెక్టర్, మహిళా అబిరుద్ధి మరియు శిశు సంక్షేమ శాక వారికి.
4. అన్ని పట్టణ సమాఖ్యల వారికీ తగు సమాచార నిమిత్తం.